# ద్రావిడ విశ్వవిద్యాలయంలో 160 KVA విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**తేది: 23.12.2016**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 160 **KVA** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం ద్రావిడ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య ఇ.సత్యనారాయణ వర్శిటీ ప్రాంగణంలోని విఐపీ హెస్ట్‌హౌస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 160 **KVA** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రత్యేక పూజలు నిర్వహించి, స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... వర్శిటీలో రెస్కో అధికారులు, సిబ్బంది సహకారంతో కొత్తగా 160 కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా వర్శిటీలో లో-ఓల్టేజీ సమస్య ఉండదని తెలిపారు. అదేవిధంగా వర్శిటీలో నిర్మితమవుతున్న కొత్త భవనాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా వీలుగా ఉంటుందని తెలిపారు. వర్శిటీలో 160 **KVA** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడానికి సహకరించిన రెస్కో డీఈ సుబ్రమణ్యం, ఏడీఈ నాగేంద్రలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రాన్స్‌ఫార్మర్ స్విచ్ ఆన్ చేసి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రెస్కో డీఈ సుబ్రమణ్యం, ఏడీఈ నాగేంద్ర, ఇంజనీరింగ్ డీఈ భాస్కర్, ఏఈ సత్యనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ రఘుపతి, వర్శిటీ సిబ్బంది, రెస్కో సిబ్బంది పాల్గొన్నారు.







